క్లుప్తంగా

ముద్ర రుణాలు ఇప్పించాలి



మాట్లాడుతున్న విజయ డెయిరీ డీడీ మధుసూదన్

కడెం: విజయ డెయిరీ సిబ్బంది పాడి రైతులకు బ్యాంక్‌ల ద్వారా ముద్ర రుణాలు ఇప్పించాలని డీడీ మధుసూదన్ అన్నారు. మండల కేంద్రంలోని విజయ పాల కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. రైతుల నుంచి డెయిరీకి నాణ్యమైన పాలు చేరేలా చూడాలని, పాడి రైతులకు దాణా, గడ్డి విత్తనాలు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లను సబ్సిడీపై రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. డెయిరీ మేనేజర్ వెంకటస్వామి, సూపర్‌వైజర్ రాజేందర్, రవి ఉన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీల చేరినవారితో బీజేపీ నేత ఏలేటి

నిర్మల్‌చైన్‌గేట్: సారంగాపూర్ మండలం లింగాపూర్ తండా సేవాయూత్ సభ్యులు, నిర్మల్ రూరల్ మండలం తల్వేద గ్రామ యూత్ సభ్యులు, సారంగాపూర్ మండలం సేవానగర్ తండా, బీరవెల్లి గ్రామాలకు చెందిన పలువురు యువకులు శనివారం బీజేపీలో చేరారు. ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆయన క్యాంప్ కార్యాలయంలో వారికి కాషాయ కండువా కప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపే విలాస్, రాంశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాథోడ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు జాదవ్ వినోద్, తేజు నాయక్ నాయకులు రాంలింగారెడ్డి, పవార్ విష్ణు, అనిల్, జమాల్ పాల్గొన్నారు.

పాపహరేశ్వరాలయ పునఃనిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్

దిలావర్‌పూర్: శ్రీమాతాన్నపూర్ణ కదిలి పాపహరేశ్వరాలయ పునఃనిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. స్థానికుల విన్నపంతో రాష్ట్ర మంత్రి ఐకేరెడ్డి రూ.10 కోట్లు కేటాయించారు. ఎస్‌ఈ మల్లికార్జున్‌రెడ్డి శనివారం ఆలయ పరిసరాలు పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు, మంత్రి పీఏ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి ఉన్నారు.

ఆలయాల హుండీ లెక్కింపు

దిలావర్‌పూర్: మండలంలోని శ్రీమాతాన్నపూర్ణ పాపహరేశ్వరాలయం, కాల్వ శ్రీలక్ష్మీ నరసింహా స్వామి ఆలయాల హుండీని శనివారం లెక్కింపు చేపట్టారు. పాపహరేశ్వరాలయంలో హుండీ, టికెట్ల రూపంలో రూ.7లక్షల నాలుగు వేలు, కాల్వ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీ ద్వారా రూ.4లక్షల ఏడు వేలు ఆదాయం సమకూరిందని దేవాదాయ ధర్మాధాయశాఖ ఇన్‌స్పెక్టర్ రవికిషన్‌గౌడ్ తెలిపారు. కదిలి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు, మాడేగాం ఉప సర్పంచ్ జాదవ్ మారుతీరావు పాల్గొన్నారు.

తీజ్ సంబురాలు



పాల్గొన్న గ్రామస్తులు, మహిళలు

సారంగాపూర్: మండలంలోని మహవీర్‌తండా పంచాయతీలో బంజారా సేవాసమితి, సేవాలాల్ సేన ఆధ్వర్యంలో తీజ్ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొమ్మిదిరోజుల పాటు తట్టల్లో గోధుమలు వేసి యువతులు పూజలు నిర్వహించారు. శనివారం శోభాయాత్రగా మొలకెత్తిన తట్టలను తీసుకుని సమీప చెరువులో నిమజ్జనం చేశారు. సర్పంచ్ పవార్ తిరుమల, నాయకులు రవీందర్, తండా నాయకుడు దుత్యాజీ, గ్రామస్తులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కడెం: మండలంలోని పాత మద్దిపడగ గ్రామంలో శేఖర్, కొత్త మద్దిపడగలో జాడి గంగవ్వ, కొలాంగూడలో సిడాం గంగారాంలు అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ శనివారం పరామర్శించారు. కాగా, కొత్త మద్దిపడగ ఉప సర్పంచ్ పంజాల రామాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు జాన్సన్‌నాయక్‌ను కలిశారు. ఆయన వెంట జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, జీవన్ రెడ్డి, లక్ష్మణ్, ఇందూర్, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: సుర్జాపూర్‌లో దుంపల వెంకటేశ్, దిలావర్‌పూర్‌లో జావిద్ బేగ్ సౌదీ అరేబియాలో ఇటీవల మరణించారు. పట్టణానికి చెందిన సాజిద్ భార్య శుక్రవారం రాత్రి మృతిచెందారు. బాధిత కుటుంబీకులను జాన్సన్ నాయక్ పరామర్శించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

మంత్రి ఇల్లు ముట్టడి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నిర్మల్‌చైన్‌గేట్:అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే.. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ పతనం తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉద్యోగులు ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో రాష్ట్రశాఖ పిలుపు మేరకు శనివారం సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఇంటికి వెళ్లి ముట్టడించారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపేలా చూడాలని మంత్రికి వినతిపత్రం అందించారు. తమను రెగ్యులరైజ్ చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ఎన్.రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజమణి, జిల్లా కార్యదర్శి లలిత, ఉపాధ్యక్షులు శైలేజా, శశికల, జిల్లా సహాయ కార్యదర్శులు గంగమణి, విజయ, లావణ్య, రమ్య, చిత్ర, భాగ్య, దేవిక, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

• మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్‌టౌన్: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురికాలనీలో రూ.20 లక్షలతో పునర్నించే రామాలయానికి శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం ఇప్పుడు ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో సుమారు 800 ఆలయాలు పునర్నిర్మించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము, నాయకులు రామకష్ణ, నెల్ల అనిల్, జాప అనిల్, ఆలయ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

‘భృతి’ కోసం పోరాటం



సమీకృత కలెక్టర్ భవనం ఎదుట ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు

నిర్మల్‌చైన్‌గేట్:బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇస్తానన్న హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ కోరారు. బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలనే నినాదంతో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను శనివారం ముట్టడించారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు రూ.2016 జీవన భృతి ఇవ్వాలన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ 2018 ఎన్నికల వాగ్దానంలో 2014 ఫిబ్రవరి, 28వ తేదీ కటాఫ్‌ని ఎత్తివేసి 2019 వరకు పీఎఫ్ కలిగి ఉన్న కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.బక్కన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రామ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, జిల్లా కోశాధికారి ఎండీ.గఫూర్, బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కట్ట లక్ష్మి, ఎస్.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు జగన్‌సింగ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

పర్యావరణహిత ప్రతిమలనే ప్రతిష్టిద్దాం



మట్టి గణపతులతో కస్బా ఉన్నత పాఠశాల విద్యార్థులు



లక్ష్మణచాంద: మట్టి వినాయకులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

భైంసాటౌన్: పర్యావరణహిత వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని ఉపాధ్యాయులు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులతో మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేయించారు. గౌతమి హైస్కూల్‌లో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. బాల బాలికలు విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతుల ప్రతిమలను వినాయక్‌నగర్‌లోని పలువురికి పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ రవీందర్, ఉపాధ్యాయులు జాదవ్ పుండలిక్ రావు పాటిల్ పాల్గొన్నారు.

తానూరు: శిశుమందిర్ పాఠశాల విద్యార్థులతో తయారు చేయించిన మట్టి వినాయకులను హెచ్ఎం దత్తత్రి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని అరవింద హైస్కూల్ విద్యార్థులు శనివారం మట్టితో గణపతి ప్రతిమలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ పార్వతీ తివారీ, టీచర్లు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: ఇందిరానగర్ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితిని జరుపుకున్నారు. చిన్నారులు వేసిన బొజ్జ గణపయ్య వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ప్రిన్సిపాల్ శ్యాంప్రకాశ్, టీచర్లు ఉన్నారు.

భైంసారూరల్: చింతల్‌బోరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాల తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు కృష్ణ అవగాహన కల్పించారు.

కుంటాల: స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, టీచర్ సంతోష్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: పీచర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేశారు. శనివారం 100 మట్టి వినాయకులను గ్రామంలో పంపిణీ చేసినట్లు హెచ్ఎం విద్యారాణి తెలిపారు. ఉపాధ్యాయురాలు హంసలత ఉన్నారు.

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని పలు పాఠశాలల్లో శనివారం విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశబూరు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి తయారుచేసి వాటిని పంపిణీ చేశారు.

మట్టి గణపతులను ప్రతిష్టించాలి

లోకేశ్వరం: ప్రతీ గ్రామంలో మట్టి గణపతులను ప్రతిష్టించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. మండలంలోని హవర్గ గ్రామంలో శనివారం ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకుడు మహేందర్‌రెడ్డి, నాయకులు రాజు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

సోన్: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో గ్రామస్తులకు శనివారం మట్టి వినాయకులు, కూరగాయ మొక్కలు ఎంపీడీవో మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఐకేపీ ఏపీఎం గంగామణి, జెడ్పీటీసీ జీవన్ రెడ్డి, సర్పంచ్ వినోద్‌కుమార్, శ్రీనివాస్, వీవోఏలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం



సమావేశంలో అధికారులను వివరాలు అడుగుతున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

సారంగపూర్: స్థానిక రైతువేదిక భవనంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ప్రభుత్వం నుంచి వచ్చిన లేఖలు చదివి వినిపించిన ఎంపీడీవో సరోజ అనంతరం సభను ప్రారంభించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో దేవితండాకు విద్యుత్ లైన్ విషయంలో జాప్యం జరుగుతుందన్నారు. స్తంభాలు వేయించి వైర్లు లాగకపోవడంతో వేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు తమ ప్రగతి నివేదికను చదువుతుండగా ప్రజాప్రతినిధులు స్వర్ణ కాలువల దుస్థితిని ప్రస్తావించారు. కాలువల్లో పూడికతో పాటు పిచ్చిమొక్కలు పెరిగిపోయాయని సాగునీరందక చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే పిచ్చిమొక్కల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జేఈ మధుపాల్ ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు. మత్స్యశాఖ అధికారులు ప్రతిసారి స్వర్ణ ప్రాజెక్టులో చేపపిల్లలు విడుదల చేసే క్రమంలో ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఎంపీటీసీ భోజారెడ్డి మండిపడ్డారు. ఈ విషయాన్ని సభాదృష్టికి తెచ్చారు. స్వయంగా మంత్రి వస్తున్నారని తెలిసినా ఎందుకు సమాచారం ఇవ్వడం లేదో చెప్పాలని అన్నారు. చేపపిల్లలు సకాలంలో చెరువుల్లో పోయకపోవడంతో మత్స్యకారులు నష్టపోతున్నారని అన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు ఇకమీదట జాప్యం జరగకుండా చూస్తామని తప్పకుండా సభ్యులకు సమాచారం ఇస్తామన్నారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ చాలాసార్లు శాఖల అధికారులు గైర్హాజరవుతున్నారని, ఇకపై ఇలాగే చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఆలూరు, కౌట్ల(బి) పీఏసీఎస్ చైర్మన్లు మాణిక్‌రెడ్డి, అయిర నారాయణరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



కుంటాల: మాట్లాడుతున్న ఎస్సైహన్మాండ్లు

నిర్మల్‌రూరల్/సారంగపూర్/కుంటాల/నర్సాపూర్(జి)/ఖానాపూర్/పెంబి/సోన్: గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి సూచించారు. నిర్మల్‌రూరల్ మండలంలోని మండపాల నిర్వాహకులతో జిల్లా కేంద్రంలోని గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్, విద్యుత్ శాఖ ఏఈ కిషోర్, చిట్యాల సర్పంచ్ రమేశ్‌రెడ్డి, న్యూ పోచంపాడు సర్పంచ్ భూమేష్, తాంస సర్పంచ్ లక్ష్మణ్, వీడీసీ సభ్యులు ఉన్నారు. వివిధ చోట్ల జరిగిన శాంతి సమావేశంలో సారంగపూర్ ఎస్సై కృష్ణాసాగర్, కుంటాల ఎస్సై హన్మాండ్లు, నర్సాపూర్(జి) ఎస్సై రవీందర్, ఖానాపూర్ సీఐ మోహన్, తహసీల్దార్ పరిమళ్‌భౌమిక్, పెంబి ఎస్సై రజినీకాంత్, సోన్ ఎస్సై సంతోషం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

‘విజయభేరి సభ విజయవంతం చేయాలి’

నిర్మల్‌చైన్‌గేట్: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభ విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు కోరారు. జిల్లా కేంద్రంలోని శ్రీహరిరావు క్యాంప్ కార్యాలయంలో శనివారం చలో విజయభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కడెం: విజయభేరి సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 ప్రధాన హామీలను విజయభేరి సభలో సోనియాగాంధీ ప్రకటిస్తారని తెలిపారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, మాజీ వైస్ ఎంపీపీ సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ దీక్ష

నిర్మల్‌చైన్‌గేట్:ఈ నెల 18 నుంచి 22 వరకు నిర్వహించే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కమలాకర్‌మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణపిలుపు మేరకు జాతీయ స్థాయిల్లో దీక్షలు చేస్తున్నట్లు వెల్లడించారు. 17న నియోజకవర్గ కేంద్రాల్లో, 18న మండల కేంద్రాల్లో నిరవధిక దీక్షలు ప్రారంభమవుతాయన్నారు. ఈనెల 18న చలోఢిల్లీ కార్యక్రమం చేపడతామని , 22 వరకు ఢిల్లీలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. నిరసనలో స్వామి, ఉపాధ్యక్షుడు గంగాధర్, నందకుమార్, సాయిచంద్, బాబు, రవి పాల్గొన్నారు.

సోయాబీన్ పంట పరిశీలన

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామంలో సోయాబీన్ పంట క్షేత్రాన్ని ఏవో నాగరాజు శనివారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు సోయాబీన్‌కు ఎల్లో మోసాయిక్ వైరస్, కాండం తొలుచుపురుగు సోకింది. దీని నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల ప్రొపినెబ్ లేదా ట్రైబ్ కానోజీల్ సల్ఫర్ లీటర్ నీటికి ఒక గ్రాముతో పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఏఈవో సృజిత, రైతులు లింగారెడ్డి, అశోక్, రమేశ్‌రెడ్డి, రత్నయ్య, సాగులు ఉన్నారు.

జిల్లా దివ్యాంగుల కమిటీ ఏర్పాటు

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రమేశ్ తెలిపారు. అర్హులైన దివ్యాంగులు రెండో కేటగిరీలో నియమాలను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదటి కేటగిరీ(5గురు సభ్యులు) దివ్యాంగుల సమస్యలు, సేవల కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ(ప్రభుత్వం గుర్తించిన)లకు సంబంధించినవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండో కేటగిరీ (5గురు సభ్యులు) దివ్యాంగుల సమస్యలపై అవగాహన, సేవాదృక్పథం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 21 సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తును జిల్లా సంక్షేమ శాఖలో సమర్పించాలని వివరించారు. వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి మహిళ, శిశు దివ్యాంగుల, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖలో సంప్రదించాలని సూచించారు.

సంక్షిప్తంగా

భవనానికి నిధులు మంజూరు

కుంటాల: మండలంలోని అందాకూర్ ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి జెడ్పీ నిధులు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. శనివారం నిధుల మంజూరుపత్రాన్ని సంఘ సభ్యులకు జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి అందజేశారు. అలాగే విఠాపూర్ ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఆమెకు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ దాసరి కిషన్, ఎంపీటీసీ మధుకర్, మాజీ ఎంపీటీసీ కన్నం లక్ష్మణ్, ముత్యం, గణేశ్, వెంకటేశ్ భోజన్న, గంగాధర్, పోశెట్టి, పిట్ల భోజన్న, సీహెచ్ రవి, రాములు, భూషణ్, ఆశన్న, సాయన్న పాల్గొన్నారు.

రాయితీ గొర్రెలు సద్వినియోగం చేసుకోవాలి

కుంటాల: ప్రభుత్వం గొల్లకుర్మల అభివృద్ధికి పంపిణీ చేసిన రాయితీ గొర్రెలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మోరె ఆనందరావు పటేల్ కోరారు. మండలంలోని లింబా(కె) గ్రామంలో 18 యూనిట్ల గొర్రెలను శనివారం లబ్ధిదారులకు అందజేశారు. మాజీ ఆత్మ చైర్మన్ సవ్వి అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సునంద గిరీష్, పశువైద్యాధికారి ప్రకాశ్, ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభం

సారంగపూర్: మండలంలోని జామ్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయం వెయిటింగ్ హాల్ ఎదుట ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పనులను శనివారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ ప్రభాకర్, కార్యదర్శి రాము ఉన్నారు.

ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోండి

తానూరు: పద్దెనిమిదేళ్లు నిండినవారు ఈనెల 19లోగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ లింగం మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో బీఎల్‌వోల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

సీపీఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఖానాపూర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ జెండాను శనివారం ఆవిష్కరించారు. ఉపాలి, రవి, ఇస్తారి, శంకర్, రమేశ్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

సోన్: సాకేర గ్రామానికి చెందిన మాజీ సాగునీటి సంఘ అధ్యక్షుడు భీంరావ్, యువకులు, వార్డు సభ్యులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేఆరు. పార్టీ నేత అల్లోల మురళీధర్‌రెడ్డి నిర్మల్‌లో తన నివాసంలో వారికి కండువాకప్పారు.

ముదిరాజ్‌లను బీసీ‘ఏ’లో చేర్చాలి

లోకేశ్వరం: ముదిరాజ్‌లను బీసీ ‘ఏ’లో చేర్చాలని ముథోల్ తాలుక కోర్ కమిటీ సభ్యుడు కిష్టయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని సంఘ భవనంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 2న నిర్మల్‌లో ఎన్టీఆర్ మైదానంలో భారీ బహిరంగసభకు ముదిరాజ్‌లు పాల్గొనాలని కోరారు. నాయకులు శ్రీధర్, కపిల్, గంగాధర్, సాయి, సాయినాథ్, అనిల్, నారాయణ, లింగం, లస్మన్న, భోజన్న, గంగాధర్ ఉన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలు అరికట్టాలి

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీ మతోన్మాద విధానాలు అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూతన్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం రాజకీయ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రాష్ట్ర నాయకుడు ఎం అడివయ్య ప్రారంభించారు. సురేష్, సుజాత, లక్షణ్, శంభు, అరవింద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ జీవితంపై నాటక ప్రదర్శన

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో ఆదివారం బీఆర్ అంబేద్కర్ జీవితంపై అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన ఉంటుందని దళిత అభివృద్ధి శాఖ అధికారి వి.రాజేశ్వర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు నాటకప్రదర్శన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

తానూరు/నిర్మల్‌రూరల్‌:జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించిన చిరుధాన్యాలు ఉత్తమ ఆహార మా..లేక ఆహార వ్యామోమమా అనే అంశంపై జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ఎల్వి జెడ్పీ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఎస్.అఖిల, దీక్షిత పాల్గొని ప్రతిభ కనబర్చారు. జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్‌లు విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రొఫెసర్ సరిత రాణి,

చెక్కు అందజేత

పెంబి: పస్పుల పంచాయతీ పరిధిలోని కొలాంగూడలో పది రోజుల క్రితం షార్ట్‌సర్క్యూట్‌తో ఆత్రం లక్ష్మణ్‌ది ఇల్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఐటీడీఏ ద్వారా తక్షణసాయం కింద రూ.25వేల చెక్కును ఐటీడీఏ ఏపీవో భాస్కర్, రాష్ట్ర కమీషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి శనివారం బాధితుడికి అందించారు. ఉప సర్పంచ్ సహదేవ్ ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

ముధోల్: ముధోల్ నియోజక వర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని శనివారం తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ ముట్టడించారు. పేదలకు దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధులు ఇవ్వాల్సి పోయి, అనుచరులు, కార్యకర్తలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ముట్టడి విషయం తెలుసుకున్న పోలీసులు వినోద్ కుమార్, నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

మోకాళ్లపై నిరసన

ముధోల్: అంగన్‌వాడీల సమ్మె శనివారం కొనసాగింది. మండల కేంద్రంలో శనివారం అంగన్‌వాడీలు మోకాళ్లపై కూర్చుని తమ నిరసన వ్యక్తం చేశారు.

సారంగపూర్: అంగన్‌వాడీల సమ్మెకు జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు సామల వీరయ్య, ఎంపీటీసీ సామల పద్మ సంఘీబావం తెలిపారు. నాయకులు ఉన్నారు.

సిద్దిపేట పర్యటనలో పంచాయతీ సెక్రటరీలు

నిర్మల్‌చైన్‌గేట్: స్వచ్ఛ బడిలో భాగంగా నిర్మల్ జిల్లా పంచాయతీ సెక్రటరీలు శనివారం సిద్దిపేట జిల్లాలో పర్యటించారు. సిద్దిపేట మున్సిపాలిటీతోపాటు రాఘవపురం పంచాయతీని సందర్శించారు. తడి, పొడి చెత్త నుంచి బయోగ్యాస్ తయారీ గురించి తెలుసుకున్నారు. బేసిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొడిచేత రీసైకిల్ విధానం గురించి తెలుసుకున్నారు.

పసుపు సాగుపై రైతులకు అవగాహన

మామడ: కొరిటికల్‌లో పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు పసుపు సాగు దిగుబడులు అంశంపై శనివారం అవగాహన కల్పించారు. పసుపు పరిశోధన కమ్మర్‌పల్లి,అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థ, కేఎస్ బయోసైన్సెస్ ఆధ్వర్యంలో వారికి సలహాలు అందించారు. సంస్థ శాస్త్రవేత్త మహేందర్ రాజన్, తదితరులు ఉన్నారు.

దీక్షాశిబిరంలో సీఎం చిత్రం గీసి నిరసన

నిర్మల్‌రూరల్: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ శనివారం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు దీక్షా శిబిరం ముందు సీఎం కేసీఆర్ చిత్రానికి గీసి నిరసనను వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట 20 రోజులుగా ఉద్యోగులు దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే.

మురుగుకాల్వల పనులు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామంలో మురుగుకాల్వల పనులను జెడ్పీ మాజీ చెర్మన్ లోలం శ్యాంసుందర్ శనివారం ప్రారంభించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ శ్యాంసుందర్, గడ్‌చాంద సర్పంచ్ వెంకట్‌రావ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నిర్మల్‌చైన్‌గేట్: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల18న నిర్వహించే బేడ బుడగ జంగం చైతన్య వేదిక విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు తుర్పాటి వెంకటేశ్ కోరారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చైతన్య వేదిక పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి మహాసభకు విద్యావంతులు, నాయకులు, నాయకులు తరలిరావాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు గంధం గంగాధర్, నక్క రాజన్న, నిర్మల్ మండల అధ్యక్షులు హన్మండ్లు, భోజన్న, కొండా రమేశ్, గణేశ్, గంధం రమేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

చోరీకి గురైన బైక్ పట్టివేత

నిర్మల్‌టౌన్: గతేడాది చోరీకి గురైన బైక్‌ను శనివారం పట్టుకున్నట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, దేవేందర్ తెలిపారు. వారి కథనం ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన వ్యక్తి బైక్‌ను గతేడాది దొంగలు ఎత్తుకెళ్లారు. నిర్మల్‌లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు చేపట్టారు. బైక్ ఆపి ధ్రువపత్రాలు అడుగగా అతను తడబడ్డాడు. అనుమానం వచ్చి బైక్ పరిశీలించగా చాసిస్ నంబర్ తొలగించారు. ఇంజిన్ నంబర్ పరిశీలించి, థర్డ్‌ఐలో ఎంట్రీ చేసి బైక్ యజమాని ఫోన్ నెంబర్ కనుగొన్నారు. అతనికి ఫోన్ చేయడంతో ఒరిజినల్ బైక్ పత్రాలు తీసుకురాగా, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి బైక్ అప్పజెప్పాడు. పట్టణ సీఐ పురుషోత్తం, ట్రాఫిక్ ఎస్సైలను డీఎస్పీ అభినందించారు.

వైభవంగా పల్లకిసేవ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట దేవస్థానంలో ఉత్తర నక్షత్ర శనివారం పురస్కరించుకుని వేంకటేశ్వర స్వామివారి పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఆలయ చైర్మన్ శ్రీధర్ పాల్గొన్నారు.